andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.5 ; కనిష్ఠం 25.9

నిజామాబాద్

జిల్లా వార్తలు

5


సోమవారం 31 మార్చి 2025



'స్థానిక' ఎన్నికలపై ప్రధాన పార్టీ

నేతల చూపు!





- గ్రామాల్లో ఉండి ఎన్నికల కోసం పట్టు బిగిస్తున్న నేతలు
- ఇప్పటినుంచే ఎన్నికల కోసం భారీగా ఖర్చు పెడుతున్న నేతలు
- ప్రధాన సీట్లపై దృష్టి పెట్టిన అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు

నిజామాబాద్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చేలోపే పట్టు బిగించేందుకు ప్రధాన పార్టీల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈదఫా ఎవరికివారే ఎక్కువగా సీట్లను సాధించేందుకు ఇప్పటినుంచే కసరత్తు చేస్తున్నారు. స్థానిక సంస్థల్లో కీలకమైన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీలో కౌన్సిలర్, కార్పొరేటర్ సీట్లను సాధించేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక సంస్థల్లో బలంగా ఉంటే వచ్చే ఏ ఎన్నికల్లోనైనా కీలకమైన ఫలితాలు సాధించే అవకాశం ఉండటంతో ముందస్తుగా ఏర్పాట్లను చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన పోటీలో ఉండే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాలు, మండల స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పూర్తిస్థాయిలో ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయడంతో పాటు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు అధికార పార్టీ నేతలు ఎత్తుగడలు వేస్తున్నారు. వీరికి దీటుగానే పోటీ ఇవ్వడంతో పాటు కీలకమైన ప్రాంతాల్లో పట్టు నిలుపుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో పట్టు ఉంటేనే వచ్చే ఎన్నికల వరకు కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉండటంతో ఎవరికి వారే గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన పోటీలో ఉండటంతో పాటు గెలుపుపై దృష్టి పెట్టి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

గ్రామాల్లో అస్తవ్యస్తంగా పాలన

జిల్లాలో స్థానిక సంస్థలన్నీ ఖాళీగా ఉన్నాయి. గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం పూర్తయి సంవత్సరం దాటింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవీకాలం పూర్తయి 9నెలలు కాగా మున్సిపాలిటీల్లో ప్రజాప్రతినిధుల పదవీకాలం పూర్తయి 3నెలలు దాటింది. జిల్లాలో కీలకమైన అన్ని స్థానిక సంస్థలు ఖాళీగానే ఉన్నాయి. ప్రతీ పార్టీకి ఈ స్థానిక సంస్థలే కీలకం. ఇక్కడ బలంగా ఉంటేనే అన్ని కార్యక్రమాలు సజావుగా కొనసాగుతాయి. ప్రభుత్వ పథకాలతోపాటు ఇతర కార్యక్రమాలన్నీ విజయవంతంగా అమలవుతాయి. స్థానిక సంస్థల్లో కీలకమైన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్లు ఏ పార్టీకి ఎక్కువగా ఉంటే వారికి అంతబలం కూడా ఉంటుంది. పార్టీ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమాలు చేపట్టిన ప్రజా ప్రతినిధులు ఉంటే విజయవంతం అవుతాయి. అధికార పార్టీకి ఎంత ఎక్కువబలం ఉంటే అంత బలంగా కార్యక్రమాలు చేసే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు రిజర్వేషన్లతో ఆలస్యమైంది. రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం తీసుకోవడంతో త్వరలోనే నిర్వహించే అవకాశముంది.

పోరుకు సిద్ధమవుతున్న నాయకులు

ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా పోటీ చేసేందుకు ప్రధాన పార్టీల నేతలు సిద్ధమంటున్నారు. గడిచిన కొన్నినెలలుగా గ్రామాల్లో ఉండి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచులు కీలకం కావడంతో ఎక్కువ మంది ఈ పదవులపై దృష్టిపెట్టి పని చేస్తున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే పోటీకి సిద్ధమవుతున్నారు. గడిచిన కొన్ని నెలలుగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన నేతలు పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తునే భారీగా ఖర్చులు పెడుతున్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ ఖరారు చేసి ఎన్నికలను నిర్వహించనున్నారు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా పోటీ పడే విధంగా ప్రధాన పార్టీల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. పదేళ్లుగా స్థానిక సంస్థల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. ఈ పదేళ్లలో వారికి స్థానిక సంస్థల్లో ఎక్కువగా అవకాశాలు రాలేదు. సర్పంచుల నుంచి జెడ్పీటీసీల వరకు ఎంపీటీసీల నుంచి కౌన్సిలర్ల వరకు పదేళ్లు తక్కువ (తరువాయి 8వ పేజీలో..)

నేడే ఈద్-ఉల్-ఫితర్

- నెలవంక దర్శనంతో ముగిసిన కఠిన ఉపవాసదీక్షలు
- దివ్య ఖురాన్ అందిన మాసం
- ముస్తాబైన ఈద్గాలు • మార్కెట్ సందడి



నగరంలో ప్రత్యేక ప్రార్థనలకు సిద్ధమైన ఈద్గాలు

నిజామాబాద్ కల్చరల్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా ముస్లింలు నెలవంక దర్శనమివ్వడంతో రంజాన్ పండుగను జరుపుకోనున్నారు. ముస్లింలు హృదయ శుద్ధి, ఆత్మశుద్ధి, ఆధ్యాత్మిక శిక్షణ, దైవకరుణకు ప్రతీక రంజాన్. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షలను పాటించి నెలవంక దర్శనంతో సోమవారం ఈద్-ఉల్-ఫితర్‌ను జరుపుకోనున్నారు. నెల రోజుల రంజాన్ ఉపవాసంలో సంవత్సరం పొడవున సంపాదించిన ధనంలో కొంత భాగాన్ని జకాత్‌రూపంలో దానధర్మాలు చేస్తూ అల్లా దయను పొందడం ప్రత్యేకంగా భావిస్తా రు. చాంద్రమానాన్ని అనుసరించి తొమ్మిదో నెలగా రంజాన్ మాసంగా ప్రత్యేకంగా భావిస్తారు. ప్రతీయేటా రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలను పాటిస్తూ తమ దైవనందిక జీవితంలో కొత్త ఆధ్యాత్మిక జీవితాన్ని గడపడం, ఐదుసార్లు నమాజ్ చేయడం ప్రత్యేకత. నెలరోజుల ఉపవాసంలో భక్తితోపాటు ఆరోగ్య నియమాలను పాటిస్తూ నెలవంక దర్శనంతో ఉపవాస దీక్షలను విరమిస్తారు. ఉపవాస దీక్షను విరమించుకున్న మరుసటి రోజున ఈద్-ఉల్-ఫితర్ జరుపుకోవడం చాంద్రమానాన్ని అనుసరిస్తూ నిర్ణయిస్తారు. పండుగ రోజున కొత్త దుస్తులను ధరించి అల్లా ప్రేమను పొందడానికి ప్రపంచ శాంతిని కోరుతూ ఈద్గాల వద్ద నమాజు చేస్తారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతీఒక్కరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. ప్రతీఇంటా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ బంధువులతో, స్నేహితులతో కలిసి విందులో పండుగను ఆస్వాదిస్తారు.

ముగిసిన ఉపవాస దీక్షలు

నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు పాటించి ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ రంజాన్‌గా భావిస్తారు. ఉపవాస దీక్ష సహేర్‌తో ప్రారంభమై 14 గంటలపాటు ఆధ్యాత్మిక చింతన, దైవిక, దానధర్మ కార్యక్రమాలు కొనసాగి ఇఫ్తార్ విందులో ఉపవాస దీక్షలు ముగుస్తాయి. నెల రోజుల ఆధ్యాత్మిక దైనందిక జీవన ప్రయాణంలో రంజాన్ పండుగ రోజు ఖురాన్ రూపంలో అల్లా సాక్షాత్కారంతో పండుగను జరుపుకుంటారు.

దివ్య ఖురాన్ అందిన మాసం

రంజాన్ నెల దివ్య ఖురాన్ గ్రంథం అవత రించిన మాసంగా ముస్లింలు భావిస్తారు. మానవాళిక సన్మార్గ బోధనం, సత్యా అసత్యాలను విడమర్చే గ్రంథంగా ముస్లింలు దీన్ని అనుస రనీయ గ్రంథంగా విశ్వసిస్తారు. నెల రోజుల ఉపవాస దీక్షలో అల్లా చివరివారం రోజులలో దివికి ఈ గ్రంథాన్ని పంపాడని చరిత్ర చెప్తుంది. సంవత్సరం పొడవునా మనిషి ఎలాంటి జీవనాన్ని కొనసాగించాలనే విషయాలను దివ్య ఖురాన్ గ్రంథం చెప్పబడిందని ముస్లిం లు భావిస్తారు.

ముస్తాబైన ఈద్గాలు

ముస్లింలు పవిత్రంగా భావించే ఈద్-ఉల్-ఫితర్ వేడుకకు ఈద్గాలు ముస్తాబయ్యాయి. జిల్లావ్యాప్తంగా ఈద్గాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేసుకోవడానికి అనువుగా షామియానాలు, మంచినీటి వసతుల ను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభం కానుండడంతో ఆయా ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్ వద్ద గల ప్రధాన ఈద్గాతో పాటు, గాంధీచౌక్ ఈద్గా, మదీనా ఈద్గా, అయిలే హదీస్ ఈద్గాలతోపాటు మజీద్‌లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మార్కెట్ సందడి

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రధాన మార్కెట్ సందడిగా మారింది. పండుగకు అవసరమయ్యే సేమియా, బిర్యానీలకు వాడే వస్తువుల కొనుగోళ్లతో జోరందుకున్నాయి. గతవారం రోజులుగా పండుగకు అవసరమయ్యే వస్తువులను కొనుగోలు చేసినప్పటికీ ముఖ్యమైన వస్తువుల కోసం జిల్లానలుమూలల నుంచి పెద్దసంఖ్యలో వినియోగదారులు జిల్లా కేంద్రంలోని ప్రధానమార్కెట్‌కు రావడంతో రద్దీగా మారాయి. నెలవంక దర్శనం ఇవ్వడంతో పండుగను సోమవారం జరుపుకోవాలని మతపెద్దలు చెప్పడంతో అర్ధరాత్రి వరకు జోరుగా రంజాన్ వ్యాపారం సాగింది. నెహ్రూపార్క్, కొజాకాలనీ, హైమద్‌పురా, బర్కత్‌పురా, శాంతినగర్, మాలపల్లి, అర్సపల్లి, పులాంగ్ చౌ రస్తా, చంద్రశేఖర్‌కాలనీ ప్రాంతాలన్నీ రంజాన్ శోభను సంతరించుకున్నాయి.

ఘనంగా ఉగాది పర్వదినం

- ఆలయాల్లో పంచాంగ పఠనం • భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



పంచాంగ పఠనం చేస్తున్న పండితుడు

నిజామాబాద్ కల్చరల్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): కొత్త ఆలోచనలు, కొత్తఆశయాలతో ఉగాది పర్వదినాన్ని జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదినానికి ఆలయాల్లో, ఇళ్లల్లో షడ్రుచుల సమ్మేళనం అయిన ఉగాది పచ్చడిని తయారుచేసుకొని దేవుడికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయాల్లో భక్తులు ఉదయం నుంచే దేవతామూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంవత్సరం పాడి పంటలు, ఆయురారోగ్యంతో ఉండాలని కాంక్షిస్తూ కుటు ంబ సమేతంగా ఆలయాల్లో పూజలు చేశారు. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో ఉగాది పచ్చడిని తయారుచేసి అందజేశారు. ఇళ్లల్లో పండుగను ఘనంగా నిర్వహించుకొని ఇరువురితో కలిసి విందు భోజనాలు చేశారు. చిన్నారులకు పెద్దలు కుడక, బత్తీస పేర్లు వేసి ఆయురారోగ్యంతో ఉండాలని ఎలాంటి భ యాలు దరచేరకుండా ఉండాలని కోరుకుంటూ ఆశీర్వదించారు. గ్రామాలు, మండలాల్లో గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంలో భాగంగా గ్రామపెద్దలంతా కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ పఠనం చేయించారు. జిల్లాకేంద్రంలోని కంఠేశ్వర్ ఆలయం, శంభులింగేశ్వరాలయం, జాన్కంపేట్ లక్ష్మీ నర్సింహాస్వామి ఆలయం, పోచంపాడ్ రాంచంద్రస్వామి ఆలయం, భీంగల్ లక్ష్మినర్సింహా స్వామి ఆలయం, ఏర్గట్ల వేం కటేశ్వరస్వామి ఆలయం, బోధన్ ఏకచక్రేశ్వర ఆలయం, వేంకటేశ్వర ఆలయం, శక్కర్‌నగర్ రామాలయం, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం ఆలయాల్లో ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఈ ఏడాది వర్షాలు, పాడి పంటలు పండుగలను పండితులచేత పంచాంగ పఠనం నిర్వహించారు.

వనదుర్గా దేవాలయంలో పంచాంగ పఠనం

పాత కలెక్టరేట్‌లోని వనదుర్గా దేవాలయంలో ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగినవిశ్వావసు నామసంవత్సర పంచాంగ పఠనాన్ని వేలేటి పశుపతిశర్మ భక్తులకు వివరించారు. ఈ సంవత్సరం పండుగలు, పర్వదినా లను భక్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రవీణ్‌కుమార్, దాస్, ఆలయ కమిటీ, టీజీవో అధ్యక్షుడు అలుక కిషన్, కార్యదర్శి అమృత్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులున్నారు.



మృతి చెందిన మైథిలి, వినయ్, అక్షర (ఫైల్)



చెరువు వద్ద పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్, ఎస్సై మహేష్


పండుగ పూట

ఎల్లారెడ్డిలో విషాదం

- తల్లితోపాటు ముగ్గురు పిల్లలు చెరువులో పడి మృతి
- ఎల్లారెడ్డి మండలం వెంకటాపురం అగ్రహారంలో ఘటన
- ఆత్మహత్యా? హత్యా? అనే దానిపై అనుమానాలు
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- పోలీసుల అదుపులోనే పిల్లల తండ్రి లింగయ్య

ఎల్లారెడ్డి, మార్చి30 (ఆంధ్రజ్యోతి): ఉగాది పండుగ పూట కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం భిక్కనూరు గ్రామంలోగల వెంకటాపూర్‌లో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. వెంకటాపూర్ అగ్రహారం గ్రామ సమీపంలో ఉన్న ఎల్లారెడ్డి పెద్ద చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లిన తల్లితోపాటు ముగ్గురు పిల్లలు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందినట్లు తెలిసింది. ఈ సంఘటనపై (తరువాయి 8వ పేజీలో..)





గిరిరాజ్ కళాశాలలో పెచ్చులూడిన పాత భవనం

గిరిరాజ్ కళాశాలలో..

ఫీజుల రగడ!

- ప్రభుత్వ కళాశాలలో పరీక్ష ఫీజుల పెంపుపై విద్యార్థుల ఆందోళన
- పేరుకే పెద్ద కాలేజీ సౌకర్యాలు అంతంతే..

నిజామాబాద్ అర్బన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పేద విద్యార్థులు చదువుకునే అటానమస్ హోదా కలిగిన ఏకైక డిగ్రీ కళాశాల గిరిరాజ్ కళాశాలలో పరీక్ష ఫీజు పెంపు వివాదాస్పదమవుతోంది. అత్యంత పేద విద్యార్థులు చదువుకునే కళాశాలలో ఒక్కసారిగా పరీక్ష ఫీజుల పెంపుపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కోర్సులు 47 వరకు ఉండగా 4500 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన గిరిరాజ్ కళాశాల ప్రస్తుతం నూతన భవనం నిర్మించిన పాత భవనంలో ఇంకా తరగతులు కొనసాగుతూనే ఉన్నాయి. పాత భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. 69 సంవత్సరాల చరిత్ర కలిగిన గిరిరాజ్ కళాశాలలో ఇటీవల పరీక్ష ఫీజు పెంపుపై విద్యార్థులు పెదవి విరుస్తున్నారు. పేదవిద్యార్థులు ఎంతో కష్టపడి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి జిల్లాకేంద్రంలోని కళాశాలలో చదువుకుంటుండగా ఇప్పుడు పెంచిన పరీక్షఫీజు విద్యార్థులకు మరింత భారం అవుతోంది. కాకతీయ యూనివర్సిటీతో పోలిస్తే అటానమస్ హోదా కలిగిన గిరిరాజ్ కళాశాలలో ఫీజుల పెంపుపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. శనివారం కళాశాలలో పలు విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టారు. అటానమస్ హోదా కలిగిన గిరిరాజ్‌కు పరీక్ష ఫీజును తగ్గించుకోవడానికి, పెంచుకోవడానికి అవకాశం ఉండగా ఒక్కసారిగా పరీక్ష ఫీజు పెంచడం వివాదాస్పదమవుతోంది. వేలాదిమంది విద్యార్థులు చదువుతున్న గిరిరాజ్ కళాశాలలో సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇటీవల నిర్మించిన నూతన భవనంలో కొంత వరకు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నప్పటికీ పురాతన భవనంలో మాత్రం సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. రెండు నెలల క్రితం న్యాక్ బృందం కళాశాలను సందర్శించగా ప్రస్తుతం ఉన్న న్యాక్-బీ గుర్తింపునకు కొంచెం అప్‌గ్రేడ్ చేస్తూ బీప్లస్ గుర్తింపు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇప్పటికే న్యాక్-బి గుర్తింపు ఉండగా న్యాక్-ఏ గుర్తింపు కోసం కళాశాలను న్యాక్ బృందం సందర్శించినప్పటికీ పెద్దగా ప్రయోజనం కలగలేదు. నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలకు ఏ ప్లస్ ఉండగా మరో కళాశాలకు బీప్లస్ ప్లస్ న్యాక్ గుర్తింపు వచ్చినా గిరిరాజ్ కళాశాలకు మాత్రం బీప్లస్ గ్రేడ్‌తోనే సరిపెట్టడం కళాశాల నిర్వహణ లోపాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు పరీక్ష ఫీజుల పెంపు వ్యవహారంతో కళాశాల ప్రతిష్ఠకు మసకబారేలా మారుతోంది.

ఎడా పెడా ఫీజుల పెంపు..

జిల్లాకు చుట్టుపక్కల ఉన్న నాలుగైదు జిల్లాలకు చెందిన పేద విద్యార్థులు గిరిరాజ్ కళాశాలలో చదువుకుంటున్నారు. 47 డిగ్రీ కోర్సులు ప్రస్తుతం కళాశాలలో ఉండగా 4,500లకుపైగా విద్యార్థులు చదువుతున్నారు. రెగ్యూలర్ విద్యార్థులకు 2వ, 4వ, 6వ సెమిస్టర్ సంబంధించి, బ్యాక్‌లాగ్ 1, 2, 3, 4, 5, 6 సెమిస్టర్లకు సంబంధించి పరీక్షఫీజు షెడ్యూల్‌ను కళాశాల ఇటీవల విడుదలచేసింది. ఈనెల 31వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లింపునకు అవకాశం ఇచ్చారు. రూ.100 అపరాధ రుసుముతో ఏప్రిల్ 4వరకు, రూ.500 అపరాధ రుసుముతో ఏప్రిల్ 6వరకు, రూ.1000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 7 తర్వాత కూడా చెల్లింపునకు అవకాశం ఇచ్చారు. కానీ పక్కనే ఉన్న కాకతీయ యూనివర్సిటీతో పోలిస్తే గిరిరాజ్ కళాశాల ఫీజులను పెంచడం వివాదాస్పదమవుతోంది. కాకతీయ యూనివర్సిటీలో కేవలం రూ.50 అపరాధ రుసుముతో ఏప్రిల్ 9వరకు పరీక్ష ఫీజును చెల్లించేందుకు అవకాశం ఇవ్వగా గిరిరాజ్ కళాశాలలో మాత్రం ఏప్రిల్ 7వరకు అపరాధ రుసుము రూ.1000తో చెల్లించేలా అవకాశమిచ్చారు. బ్యాక్‌లాగ్ బీఏ, బీకాం జనరల్ విద్యార్థులకు సంబంధించి కాకతీయ యూనివర్సిటీలో రూ.650, 2, 4 సెమిస్టర్లకు ఫీజులు ఉండగా 6వ సెమిస్టర్‌కు రూ.950 ఫీజు నిర్ణయించారు. బ్యాక్‌లాగ్‌కు సంబంధించి 3 పేపర్లకంటే ఎక్కువగా ఉంటే రూ.550, 2 పేపర్ల లోపు ఉంటే రూ.450 నిర్ణయించారు. గిరిరాజ్ కళాశాలలో మాత్రం బీఏ అన్ని గ్రూపులకు బ్యాక్‌లాగ్‌కు 3 పేపర్లకంటే ఎక్కువగా ఉంటే రూ.800లు, 2 పేపర్లు ఉంటే రూ.600, కన్సోల్‌డేట్ మెమోకు రూ.100లు నిర్ణయించారు. రెగ్యూలర్ విద్యార్థులకు 2, 4, 6వ సెమిస్టర్‌కు రూ.800, కన్సోల్‌డేట్ మెమో, ప్రొవిజినల్ సర్టిఫికెట్‌కు అదనంగా 6వ సెమిస్టర్ విద్యార్థులు రూ.600 చెల్లించాలని నిర్ణయించారు. బీకాం కంప్యూటర్ విద్యార్థులకు పరీక్ష ఫీజు రూ.900, కన్సోల్‌డేట్ మెమో రూ.100, బ్యాక్‌లాగ్ విద్యార్థులకు 3 పేపర్లకంటే ఎక్కువగా ఉంటే రూ.900లు, 2 పేపర్లు ఉంటే రూ.600లు, కన్సోల్‌డేట్ మెమో రూ.100లు నిర్ణయించడం విద్యార్థుల ఆగ్రహానికి కారణం అవుతుంది. కాకతీయ యూనివర్సిటీలో బీఎస్సీ విద్యార్థులకు 2, 4 సెమిస్టర్లకు రూ.750, 6వ సెమిస్టర్‌కు రూ.1050 ఉండగా, గిరిరాజ్‌లో మాత్రం 2, 4 సెమిస్టర్లకు రూ.1000, 6వ సెమిస్టర్‌కు రూ.1500ల ఫీజును నిర్ణయించారు. పీజీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు సంబంధించి రూ.36వేల ఫీజు ఉండగా 20వేలు మాత్రమే విద్యార్థులకు స్కాలర్‌షిప్ రూపంలో వస్తుందని మిగిలిన రూ.16వేలు విద్యార్థులే ఫీజు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది.



ఫీజుల పెంపుపై ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు (ఫైల్)

మౌలిక సదుపాయాలు అంతంతే..

ఎంతో ఘనచరిత్ర కలిగిన గిరిరాజ్ కళాశాలలో మౌలిక సదుపాయాలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. వేలాది మంది విద్యార్థులు చదువుకునే కళాశాలలో ఉదయం సెషన్, మధ్యాహ్నం సెషన్‌లుగా తరగతులు నిర్వహిస్తున్నారు. కళాశాలలో ప్రస్తుతం ఉన్న తరగతి గదులు సరిపోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పాత భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుంది. తరగతి గదుల్లో పెచ్చులు ఊడి విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి. కళాశాలలో జిమ్ లేకపోవడం కూడా పెద్ద లోటే. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోగా కనీస సౌకర్యాల కల్పనలో కళాశాల నిర్వాహకులు పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఔట్‌సోర్సింగ్ పద్ధతిన పనిచేసే అధ్యాపకులు ఏదో చుట్టపు చూపుగా కళాశాలకు వచ్చి వెళ్తూ జీతాలు మాత్రం పొందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది ఇతర కార్యక్రమాలకు వెళ్తూ కళాశాలలకు డుమ్మాలు కొడుతున్నట్లు తెలుస్తోంది.

గత ఏడాది ఫీజులే..

• రామ్మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్

కళాశాలలో సెమిస్టర్ ఫీజులకు సంబంధించి గత సంవత్సరం ఉన్న ఫీజులనే ప్రస్తుతం కొనసాగిస్తున్నాం. తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఫీజుల ప్రకారమే ఫీజులు తీసుకుంటున్నాం. ఫీజుల పెంపు అనేది అవాస్తవం.

బ్రాహ్మణపల్లిలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర



హనుమాన్ శోభయాత్రలో హనుమాన్ భక్తులు

జక్రాన్‌పల్లి,మార్చి30(ఆంధ్రజ్యోతి):మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్రను హనుమాన్ స్వాములు ఘనంగా జరుపుకున్నారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి హనుమాన్ భక్తి పాటలు పాడుకుంటూ..ఈశోభయాత్రను నిర్వహించారు. ఈశోభాయాత్ర హనుమాన్ ఆలయం వరకు చేరుకుంది. అనంతరం ఆలయంలో హనుమాన్ స్వాములు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయం వద్దఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో గురుస్వాములు శ్రీపతిశేఖర్, అశోక్, సాయిరాం, మల్లయ్య, గంగారాం, శ్రీనివాస్, నర్సయ్య, హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

పెగడాపల్లి, అమ్దాపూర్‌లో జడకొప్పులాట



జడకొప్పులాట నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,మార్చి30(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని పెగడాపల్లి, అమ్దాపూర్ గ్రామాలలో ఉగాది పండుగ సందర్భంగా ఆనవాయితీగా నిర్వహించే జడకొప్పులాటను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థుల ఆచారం ప్రకారం వేప చెట్టుకు తాళ్లతో జడకొప్పులాట కొలాటం ఆడతారు. దీని వల్ల గ్రామ దేవతలు చల్లబడుతారని ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉంటారని నమ్మకంగా ఈ జడకొప్పులాట నిర్వహిస్తారు. జడకొప్పులాటను చూడడానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చిరు. జడకొప్పులాట నిర్వాహకులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

జక్రాన్‌పల్లి:మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఉగాది వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.గ్రామాల్లోని ఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మునిపల్లి, అర్గుల్‌లో లక్ష్మీనర్సింహస్వామి ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పడకల్‌లో జడకొప్పు ఆటఆడారు.కేశ్‌పల్లిలో బండరాయి(గుండు) ఎత్తెపోటీలు నిర్వహించారు.గ్రామాలలో పంచాంగ పఠనంనిర్వహించారు. పండితులు రానున్న కాలం గురించి పంచాంగ పఠనం ద్వారా భక్తులకు తెలిపారు.

ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ



పొతంగల్‌లో రంజాన్ తోఫాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోటగిరి,మార్చి30(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండల కేంద్రంలో ఆదివారం నిరుపేద ముస్లింలకు కాంగ్రెస్ నాయకులు గంధపు రాజు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. సోమవారం రంజాన్ పండుగను ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో నిరుపేద ముస్లింలు వందమందికి రంజాన్ తోఫాలు అందజేశారు. రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు చేపట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మన్సుర్, సాయిలు, దత్తు, అహ్మద్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ బెడ్డు నిర్మాణపు పనులు ప్రారంభం



మోర్తాడ్‌లో సిమెంట్ బెడ్డుకు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

మోర్తాడ్,మార్చి30(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉగాది పర్వదినాన ఆలయ ప్రాంగణంలో సీసీబెడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు పనులు ప్రారంభించారు. బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్, ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.8లక్షల 50వేలతో నిధులను మంజూరు చేయించారు. దీంతో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.నిధులు మంజూరు చేయించిన సునీల్ కుమార్‌కు గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో వీడీసీ అధ్యక్షుడు జక్కం అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, డీసీసీబీ డైరెక్టర్ మోత్కు భూమన్న, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గిర్మాజి గోపి, మాజీ ఎంపీపీ గంగాధర్, ఏఎంసీ డైరెక్టర్ మహిపాల్, చొక్కా యి గంగారెడ్డి, సుదీర్ నాయక్, నజీర్, శ్రీధర్, కడపటి రాజేశ్వర్, పృధ్వీరాజ్, గురువయ్య, జైని పెద్ద గంగారాం, జేసీ గంగారాం, ప్రవీ ణ్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం, తల్లిబిడ్డ క్షేమం

బోధన్‌రూరల్,మార్చి30(ఆంధ్రజ్యోతి): సాలూర మండలం నుండి బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో ప్రసూతి కోసం తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు అధికమవ్వడంతో వాహనాన్ని పక్కకు ఆపి ఈఎండీలు ఉన్నతాధికారుల ఆదేశంతో ప్రసవం చేశారు. ఈ సందర్భంగా మహిళకు ఆడబిడ్డ జన్మిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు 108సిబ్బందిని అభినందించారు. అనంతరం ఈఎండీ శివ దినేష్, పైలెట్ వెంకట్‌లు తల్లిబిడ్డలను ఆసుపత్రిలో చేర్పించారు.

గుండుహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

కమ్మర్‌పల్లి మార్చి 30:(ఆంధ్రజ్యోతి) ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సహకార చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆదివారం మండలంలోని చౌట్‌పల్లి గుండు హనుమాన్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలగికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి, పడిగెల ప్రవీన్ , తిప్పిరెడ్డి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఉగాది వేడుకలు



కోటగిరిలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న దృశ్యం



కోస్లీలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న దృశ్యం



హనుమాన్ మందిరంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న దృశ్యం

కోటగిరి,మార్చి30(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలో ఆదివారం నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాది వేడుకలను పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షడ్రుచులతో కూడిన పచ్చడిని తయారు చేసి పంచి పెట్టారు. మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం, అభయ బసవేశ్వర మందిరంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు.

● పొతంగల్‌లో..

పొతంగల్ మండలంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది వేడుకలను పురస్కరించుకుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పొతంగల్‌లో సాయిబాబా, కారేగాం మహదేవుని గుట్ట ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం ఏర్పాటు చేశారు. ఆలయాల్లో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

● రుద్రూరులో..

రుద్రూరు మండలంలో ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉగాది విశ్వవసు నామ సంవత్సరం పురస్కరించుకుని హిందు సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగాయి. అంబం గ్రామంలో హిందు సంఘాల ఆధ్వర్యంలో ధర్మ ధ్వజం కాషాయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం హనుమాన్ మందిరంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: తెలుగు వారి నూతన సంవత్సర ఆరంభ ఉగాది వేడుకలను ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తమ ఇళ్లను మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ విశ్వవసు నామ సంవత్సరానికి సంబంధించిన పంచాంగ శ్రవణాన్ని వేద పండితులు నిర్వహించారు. పలువురు తమ రాశి ఫలాలను తెలుసుకుని నూతన సంవత్సరంలో అంత మంచి జరగాలని వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.

బోధన్‌రూరల్: శ్రీ విశ్వవసు నామ సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేద పండితులు ప్రవీణ్ మహరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ స్వాములతో కలిసి భక్తులకు ఉగాది పచ్చడిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండెటి శంకర్, బోదు శేఖర్, గురు స్వాములు, హనుమాన్ భక్తులు, హనుమాన్ స్వాములు, గురుస్వామి కన్నయ్య విజయ గురుస్వామి, గురుస్వామి హనుమాన్‌లతో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరికి శుభం కలుగుతుంది

శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్ని రాశుల వారికి అంత మంచి జరుగుతుందని వేద పండితులు గణేష్ మహరాజ్, సంతోష్ మహరాజ్ అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయంలో సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం పంచాంగ శ్రవణం నిర్వహించారు. శ్రీ విశ్వవసు సంవత్సరంలో అన్ని రాశుల వారికి సకల శుభాలు కలుగుతాయన్నారు. పాడిపంటలు చల్లగా ఉండాలని, ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ ఏడాది అందరికి శుభసూచికమని పంచాంగ శ్రవణం నిర్వహించారు. పంచాంగ శ్రవణానికి భక్తులు, పట్టణ ప్రముఖులు తదితరులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్‌చారి,బోధన్‌గ్రామాభివృద్ధి కమిటీచైర్మన్ గంగాధర్‌రావు పట్వారీ, వినోద్ పట్వారీ,శివాలయం కమిటీ నిర్వాహకులు,భక్తులు పాల్గొన్నారు.

● గోశాలలో యజ్ఞం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగను బోధన్ పట్టణ, సాలూర, బోధన్ మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో సాయంత్రంపూట పంచాగ శ్రవణం నిర్వహించారు. పాడిపంట చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోధన్ పట్టణంలోని దయానంద ఆర్యసమాజ్ గోశాలలో ఉగాది పండుగ సందర్భంగా యజ్ఞ, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ప్రదీప్ గుప్తా, దయానంద గోశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

● వైభవంగా ఉగాది ఉత్సవాలు

వర్ని: వర్ని మండలంలో ఆదివారం ఉగాది పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు కొత్త దుస్తులు ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరాల వద్ద వేద పండితులచే పంచాంగ పఠనం విన్నారు. దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. కొత్త ఏడాది సుఖశాంతులతో గడపాలని వేడుకున్నారు.

కమ్మర్‌పల్లి: తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదిన సంబరాలను ఆదివారం కమ్మర్‌పల్లి మండల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాక్టర్‌లతో ఊరేగింపు నిర్వహించారు. స్థానిక లక్ష్మీనరసింహస్వామి అలయం నుంచి గ్రామ ప్రధాన విధుల గుండా గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బోగ రామస్వామి, బుచ్చిమల్లయ్య కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అలయ అర్చకుడుశివ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.ఈసందర్భంగా ఇండ్లలో షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిని పంపిణీచేసి పరస్పర ఉగాదీ శుభాకాంక్షలు తెలుపుకున్నా రు.కాగ మండలప్రజలకు మండలంలో వివిద పార్టీలనాయకులు ఉగాదీ శుభాకాంక్షలు తెలిపారు

భీమ్‌గల్‌టౌన్: పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ ప్రాంతంలో పచ్చడిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల నర్సయ్య, విద్యావిషయక సలహాదారులు శ్రీధర్ ఉగాది పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. అనంతరం పురోహితులు రాజేంద్రప్రసాద్ పంచాంగ శ్రవణాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గౌరవ అధ్యక్షులు గంగారాం, ప్రధానాచార్యులు రాస రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. నర్సారెడ్డి పాల్గొన్నారు. సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి ఆధ్వర్యంలో అంగడి బజార్ ప్రాంతంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం చేపూర్ లోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ఉగాది ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కళాశాలప్రాంగణాన్ని రంగురంగుల పూలతో అలంకరించారు. ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉగాది పండగ నూతన సంవత్సరానికి నాంది అని, నూతన లక్ష్యాలను నిర్ణయించుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, ప్రిన్సిపాల్ అర్కె పాండే, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బోధన్ గోశాలలో యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం



మెండోరలో పంచాంగం శ్రవణం చేస్తున్న పురోహితుడు

మెండోర: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన వేడుకలను ప్రజలు ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మెండోర, బుస్సాపూర్, వెల్కటూర్, పోచంపాడ్, కోడిచర్ల, దూదిగాం, సావెల్, సోన్‌పేట్ గ్రామాలలో భక్తులు పూజలు చేశారు. ఉగాది పంచడిని ప్రసాదంగా తీసుకున్నారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణం చెప్పారు. ఈ కార్యక్రమంలో విడిసి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాక్లూర్:మండలంలోని వివిధ గ్రామాలలో ఉగాది వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మామిడిపల్లిలోని అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలలో ఆలయాల వద్ద పంచాంగ శ్రవణం చేశారు.

డొంకేశ్వర్: డొంకేశ్వర్ మండలంలోని అన్నారం సిర్పూర్, డొంకేశ్వర్, నూత్‌పల్లి గ్రామాలో ఉగాది పండుగను ప్రజలు శడ్రుచులతో ఆనందోత్సవాల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. అన్నారం నరసింహస్వామి ఆలయంలో, డొంకేశ్వర్ రామాలయం, సిర్పూర్ హన్మాన్ ఆలయంతో పాటు ఆయా గ్రామాల్లో వేద బ్రాహ్మణులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. గృహాల్లో పచ్చడి సేవించి ఒక్కొక్కరు పచ్చడి వితరణ చేసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలు ఆలయాల వద్ద పూజలు నిర్వహించారు.

వేల్పూర్: వేల్పూర్ మండల గ్రామాలలో ఆదివారం ఉగాది వేడుకలను భక్తి శ్రద్దలతో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయాల వద్ద పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం సాయంత్రం వివిధ దేవాలయాల చుట్టు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలతో ప్రదక్షిణలను నిర్వహించారు.



కమ్మర్‌పల్లిలో ..



భీమ్‌గల్‌లో ఉగాది వేడుకలకు హాజరైన చిన్నారులు



ఆర్మూర్‌లో సాంప్రదాయ దుస్తులతో కళాశాల విద్యార్థులు

నెల వంక దర్శనంతో నేడు ఈద్-ఉల్-ఫితర్

● ప్రత్యేక నమాజ్ కోసం ముస్తాబైన ఈద్గాలు

కమ్మర్‌పల్లి,మార్చి 30(ఆంధ్రజ్యోతి):ఉర్దూ క్యాలండర్ ప్రకారం షవ్వాల్ నెలవంక దర్శనంతో ముస్లీం రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవడానికి సన్నద్ధమయ్యిరు. మార్చి నెల 2వ తేదీ నుంచి ప్రారంభించిన కఠోర ఉపవాసదీక్షలు షవ్వాల్ నెలవంక దర్శనంతో ముగించి సోమవారం ఉదయం ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజ్‌లు ఆచరించడాన్ని సిద్ధమయ్యారు. నెల రోజుల పాటు ఐదుపుటల నమాజ్‌లతో పాటు ఇషానమాజ్, 20రకాత్ ల ప్రత్యేక తరావీనమాజ్‌లు, దివ్యఖురాన్ పఠనంతో నెలరోజులపాటు ఒకవైపు మజీద్‌లు,మరోవైపు ముస్లీంల ఇళ్లు అధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.మండలంలోని కమ్మర్‌పల్లి,ఉప్లూర్, చౌట్‌పల్లి,అమీర్‌నగర్, కోనాసముందర్ గ్రా మాలలోని ఈద్గాలు ఈద్ ప్రత్యేక నమాజ్‌లకోసం సిద్దంచేశారు.

మోర్తాడ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా మగ్గిడి శంకర్

మోర్తాడ్, మార్చి30(ఆంధ్రజ్యోతి):మోర్తాడ్ మండల గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా మగ్గిడి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉగాది పర్వదినాన నూతన కమిటీని సర్వ సభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మగ్గిడి శంకర్, ఉపాధ్యక్షుడు ఎన్. సుదర్శన్, కోశాధికారి బి. సత్యనారాయణ ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. శివ, గంగాధర్, నవీన్, గంగారాం, శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో నల్ల పోచమ్మ జాతర

● ఆలయం చుట్టూ ఎడ్లబండ్లను తిప్పిన భక్తులు ● తరలివచ్చిన భక్తులు

నాగిరెడ్డిపేట, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఉగాది పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలో నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. జాతర ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఉగాదినాడు భక్తులు అమ్మవారి ఆలయం చుట్టూ ప్రధాన రహదారి గుండా ఎడ్లబండ్లను తిప్పి అమ్మవారిని దర్శిం హోగిరేకవిచుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని నాగిరెడ్డిపేట , గోపాల్‌పేట, చీనూర్, వాడి, మాల్తుమ్మెద, గోలి లింగాల తదితర గ్రామాలకు చెందిన భక్తులు ఎడ్ల బండ్లను సుందరంగా అలంకరించుకుని అమ్మవారి ఆలయం చుట్టూ బండ్లను తిప్పి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంలో ఆలయం చుట్టూ బండ్లు తిరిగే కార్యక్రమాన్ని తిలకించడానికి కామారెడ్డి ,మెదక్ జిల్లాల పరిసర మండలాలకు చెందిన భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ఇతను మొక్కులు తీర్చుకున్నారు. నల్ల పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్, స్థానిక ఎస్సై మల్లారెడ్డి లతోపాటు నాగిరెడ్డిపేట , ఎల్లారెడ్డి లింగంపేట పోలీస్ స్టేషన్‌ల పోలీసు సిబ్బంది గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు హన్మంత్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల ప్రజా ప్రతినిధులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో ఘనంగా ఉగాది వేడుకలు

ఎడపల్లి, మార్చి30(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలో ఆదివారం నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాది వేడుకలను పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. షడ్రుచులతో కూడిన పచ్చడిని తయారు చేసి పంచి పెట్టారు. మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్ర యువజన సంఘం ఆధ్వర్యంలో పచ్చడిని పంపిణీ చేశారు. మండలంలోని ఠానాకలాన్ గ్రామంలో అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం జడకొప్పులాటను ఏర్పాటు చేశారు.

మండుతున్న ఎండలు..వట్టిపోతున్నబోర్లు

● బోర్ల నుంచి నీరు రాక రైతుల అష్టకష్టాలు

● వరిపంటను బతికించుకునేందుకు ట్యాంకర్లద్వారా నీరు అందజేత



ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చిపోస్తున్న దృశ్యం

కామారెడ్డిటౌన్,మార్చి 30 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతుకు విత్తు వేసినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు అష్టకష్టాలు పడుతుంటాడు. పంటకు ఏ చిన్నరోగం వచ్చిన అల్లడుతూ రోగాన్ని నివారించేందుకు ఎన్నో మార్గాలను వెతుకుతూ చివరకు పంట ను కాపాడుకుంటాడు. పగలు రాత్రి తేడాలేకుండా పంటను సంరక్షిస్తు చేతికి వచ్చేవరకు కంటికి రెప్పల కాపాడుకుంటాడు. అలాంటి రైతు లకు ప్రస్తుతం నిప్పులు కురిపిస్తున్న భానుడితో మరో ఆపద వస్తుంది. జిల్లాలోనే అనేక మండలాల్లో మండుతున్న ఎండలకు బోర్లు వట్టిపోత టున్నాయి. బోర్లపైనే ఆధారపడి పంటలు సాగుచేసే రైతులకు కన్నీరే మిగులుతుంది. ఇప్పటికే చాలాచోట్ల పంట పోలాల్లో నేరళ్లు బారుతు న్నాయి. దీంతో కొందరు వరిపంటలను బతికించుకునేందుకు ఆర్థికపర మైన ఇబ్బందులు తలెత్తిన ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకుని వచ్చి పంటపోలాలకు అందిస్తున్నారు.అలాంటి దృశ్యమే ఆదివారం రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఓ రైతు పంటను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చి పంటకు పడుతుంటే ఈ దృశ్యాలను పలువురుచిత్రికరించి సోషల్‌మీడి యాలో పెడితే రైతుల కష్టాన్ని దూరం చేసేవిధంగా ఆ దేవుడు కరు ణించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

రైతులు లాభదాయకమైన పంటలు పండించాలి

మోస్రా,మార్చి30(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవూర్ గ్రామంలో ఉగాది పర్వదినం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగ రోజున ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ ఏడాది రైతులు లాభదాయకరమైన పంటలు పండించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉమ్మడి వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సురేష్ బాబా, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, గోవూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ పై హర్షం

ఆర్మూర్ టౌన్, మార్చి30(ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాప్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడంపై కాంగ్రెస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ హర్షం వ్యక్తం చేస్తు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నెరవేస్తున్నారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

గ్రామాల అభివృద్ధే సీఎం లక్ష్యం

మెండోర, మార్చి30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో చాకిర్యాల్ లో రూ. 20 లక్షలతో, కోడిచర్ల గ్రామంలో రూ. 5 లక్షలతో అంతర్గత రోడ్డు పనులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాడు పాదయాత్ర చేసినప్పుడు రాష్ట్రంలో గ్రామాల సమస్యలు ప్రతీ ఒక్కటి తెలుసుకొని నేడు ప్రతీ ఒక్క సమస్య పరిష్కరిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురళి, లింగన్న, రవి, శ్రీనివాస్, మధు, రాము, సంతోష్, మల్లేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

కమ్మర్‌పల్లి మార్చి 30:(ఆంధ్రజ్యోతి) మండలంలోని హసాకొత్తూర్ గ్రామంలో రూ.15 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ల పనులకు మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించిన జిల్లా ఇన్‌చార్జిమంత్రి జుపల్లి కృష్ణరావు, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్‌లకు గ్రామస్తుల తరఫున కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి, జిల్లా నాయకుడు పడిగెల ప్రవీన్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాలెపు నర్సయ్య, ఉపాధ్యక్షుడు సుంకెట బుచ్చన్న, నాయకులు రేవతి గంగాధర్, రవి, క్రాతి, ఎడ్ల శ్రీకాంత్, శ్రీనివాస్, గోపిడి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిధుల లేమితో నిలిచిపోయిన
పాఠశాల భవన సముదాయాలు

● రెండేళ్లుగా నిర్మాణాలు పూర్తి కాని పాఠశాల భవన సముదాయాలు ● అరకొర వసతుల మధ్య భిక్కుభిక్కుమంటున్న విద్యార్థులు
● ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఎల్ఈడీ టీవీల ఏర్పాటు కోసం ప్రణాళిక


నిలిచిపోయిన అచ్చంపేట జిల్లా పరిషత్ పాఠశాల తరగతి గదుల నిర్మాణం

నిజాంసాగర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మన ఊరు మనబడి పథకానికి ప్రభుత్వం నిధులు కేటాయించలేక పోయింది. గత తెలంగాణ ప్రభుత్వంలో మన ఊరు మన బడి అనే పథకానికి శ్రీకారం చుట్టింది. మన బడులకు పాఠశాల గదిలో కొరత లేకుండా చేసేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ అధికారం కోల్పోయాక అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మన ఊరు మనబడి అమ్మ ఆదర్శాలు పాఠశాలలుగా మార్పిడి చేసింది. మన ఊరి మన బడికి నిధులు కేటాయించకపోవడంతో పాఠశాలల భవన సముదాయాలు రెండేళ్ల గడుస్తున్నా నిర్మాణం పూర్తి కాలేకపోయాయి. వీటిని నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతూ ఉన్నా పాలకులు అధికార యంత్రాంగం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాల అరకొర వసతుల మధ్యన విద్యాభ్యాసం కొనసాగుతూనే ఉన్న పట్టించుకునే పాపాన పోవటం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల భవన సముదాయానికి మన ఊరు మనబడి పథకానికి ఎంవో ఎంబీ-1, ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా కోటి 43 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ నిధులతో జిల్లా పరిషత్ పాఠశాలకు మూడు అదనపు గదుల 73 లక్షల రూపాయలు కేటాయించింది. 63 లక్షల రూపాయలు ప్రాథమిక పాఠశాలకు కేటాయిస్తూ ఈ నిధులతో ఐదు పాఠశాల గదుల నిర్మాణం చేపట్టడంతో పాటు కిచెన్ సెట్ డైనింగ్ హాల్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మూడు గదులు తోపాటు లైబ్రరీ ల్యాబ్ నిర్మాణం చేయాల్సి ఉంది. ఈ పాఠశాలలో మౌలిక వసతితో పాటు గదుల నిర్మాణానికి గత ప్రభుత్వం ఫిబ్రవరి 10, 2023న అప్పటి ఎమ్మెల్యే హనుమాన్ షిండే శంకుస్థాపన చేశారు. 2023, మార్చి నెలలో మన ఊరు మనబడి పథకం కింద పాఠశాలల నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టింది. పనులు చేపించుకున్న కాంట్రాక్టర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గదుల నిర్మాణం చేపట్టారు. రెండంతస్తులుగా పిల్లర్లు వేసి స్లాబ్ నిర్మాణాలు పూర్తి చేశారు. పనులు చేజిక్కించుకున్న కాంట్రాక్టర్‌కు 50 లక్షల బిల్లులను చెల్లించేందుకు ఇంజనీర్ శాఖ నమోదు చేసింది. కానీ ప్రభుత్వం కేవలం 10 లక్షల బిల్లులు మాత్రమే చెల్లించారు. ఈ పాఠశాలల భవనాల సముదాయ నిర్మాణం నిలిచిపోయింది. ప్రాథమిక పాఠశాల అరకొర వసతుల మధ్యన కొనసాగుతూనే ఉంది. పాఠశాల వరండాలని కాకుండా కార్యాలయంలో కూడా విద్యాభ్యాసం కొన సాగుతూ ఉంది. ఈ పాఠశాల ప్రభుత్వం 1960లో ఏర్పాటయింది. అప్పట్లో నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల ప్రాంతంలో ఉన్న అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉమ్మడి జిల్లాలోని ఎంతో ప్రాముఖ్యత ఉండేది. పాఠశాలకు పూర్వ వైభవం గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించక పోవడంతోనే ఈ భవనాలు పూర్తి కావడం లేదు.. పాఠశాలనాకు చాలా ఆవరణలో మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మాణానికి ఇప్పటికీ శ్రీకారం చుట్ట లేకపోయారు. ఇదే పాఠశాలలో ఐఎఫ్‌పీ కార్య క్రమం కిందట ఐదు లక్షల రూపాయలు ఎంతో మూడేసి ఎల్ఈడీ టీవీలను కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. మన ఊరు మనబడి పథకానికి ప్రభుత్వం స్వస్తి పలికింది. ఈ పథక స్థానంలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకంగా తీర్చి దిద్దింది. ఈ నెల 15వ తేదీన జిల్లా కలెక్టర్ అచ్చంపేట పా ఠశాల సందర్శించారు. ఈ పాఠశాలలో అభ్యాసన సామ ర్థ్యాలను పెంచేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కంప్యూ టర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు నిర్మాణం నుంచి నిలిచిపోయిన పాఠశాలల భవన సముదాయాలు నిర్మాణాలు చేయించాలని విజ్ఞప్తి చేశారు. కానీ ఇప్పటికీ ఎలాంటి పనులు చేపట్టక పోవడం కొసమెరుపు. ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వ యంత్రాంగం స్పందించి పాఠశాల సముదాయాల నిర్మాణాలను పూర్తి చేయించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



2023లో మన ఊరు మన బడి పథకానికి శిలాఫలకం వేసిన అప్పటి ఎమ్మెల్యే షిండే


పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఉన్న డైనింగ్ హాల్

● ఒకే గదిలో మూడు తరగతులు నిర్వహిస్తున్నాం



ప్రాథమిక పాఠశాలలో తరగతుల కోసం తీవ్రంగా ఉంది. ఒకే గదిలో మూడేసి తరగతులను ఆఫీస్ కార్యాలయంలోనే నిర్వహిస్తున్నాం. మరో రెండు తరగతులకు వరండాలో పాడుబడ్డ పాఠశాల వీధిలో ఒకనసాస్తున్నాం. విద్యాభ్యాసంలో అనేక పాట్లు పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

- లాల్‌సింగ్, ప్రధానోపాధ్యాయుడు

● జడ్పీ పాఠశాల లైబ్రరీ ల్యాబ్ గదుల కొరత ఉంది



పాఠశాలలో తరగతులు ఉన్నప్పటికీ ల్యాబ్ లైబ్రరీ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల భవన సముదాయంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌కు మూడు భవనాలు నిర్మాణం చేపడుతున్నారు. కాని అవి ఇప్పటికీ నిర్మాణం పూర్తి కావడం లేదు. గదులనిర్మాణం పూర్తయితే ఇబ్బందులు తొలగిపోతాయి.

- వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు సౌకర్యాలు కరువు

● ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు


మరుగుదొడ్లు, మూత్రశాలలు లేని నసురుల్లాబాద్ బస్టాండ్

నసురుల్లాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్టాండ్‌లో సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నసురుల్లాబాద్ మండల పరిధిలోని నిజామాబాద్, బాన్సువాడ, బోధన్, హైదరాబాద్, వెళ్లే ప్రయాణికులు మండల కేంద్రమైన నసురుల్లాబాద్ బస్టాండ్‌లో కనీసం బస్టాండ్‌లో ప్రయాణికులకు, మరుగుదొడ్లు లేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం మండల కేంద్రమైన బస్టాండ్ లో, చుట్టుపక్క మండలాల ఉండే కాకుండా ఇతర గ్రామాల నుంచి వచ్చి ప్రయాణికులు బస్సుల కోసం ఎదురుచూస్తుంటే, సమయానికి బస్సులు రాకపోవడంతో, మూత్రశాలలు మరుగుదొడ్లు లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే మండల పరిధిలోని, కంశేట్‌పల్లి, దుర్కి, గ్రామాల్లో బస్టాండ్‌లు శిథిలావస్థలోకి చేరడంతో ప్రయాణికులు, కనీసం నిల్చుందామంటే, నీడ లేక రోడ్డుపైనే ప్రయాణికులు గంటల తరబడి నిల్చుంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, గ్రామాల్లో ఆర్టీసీ బస్టాండ్లలో, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, శిథిలావస్థకు చేరిన బస్టాండ్, మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, మండల ప్రజ లు కోరుతున్నారు. అలాగే నూతనంగా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత, ప్రజల సౌకర్యాలు పట్టించు కోవడం లేదని, నిత్యం ప్రయాణించే ప్రయాణికుల ఇబ్బందులు గమనించి, ఆర్టీసీ అధికారులు ప్రజలకు, ఆర్టీసీ ప్రాంగణంలో, మరుగుదొడ్లు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

నసురుల్లాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు. తరచూ ప్రయాణికులు నసురుల్లాబాద్ నుంచి బోధన్, నిజామాబాద్, హైదరాబాద్‌కు తరలి వెళుతుంటారు. కాని బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నాం.

- సాయి, ప్రయాణికుడు

కోటగిరిలో కుస్తీ పోటీలు


కోటగిరిలో కుస్తీ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కోటగిరి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీపోటీలు నిర్వహించారు. కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కుస్తీపోటీలకు కోటగిరి, పొతంగల్, సాలూర మండలాలతో పాటు మహరాష్ట్ర నుంచి కుస్తీవీరులు తరలివచ్చారు. 50రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు కుస్తీపోటీలు నిర్వహించారు. కుస్తీపోటీలలో పలువురు కుస్తీవీరులు తమ ప్రతిభను చాటారు. విజేతలు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్, విండో అధ్యక్షుడు కూచి శ్రీనివాస్, గ్రామ కమిటీ సభ్యులు పాకాల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డిలో వైభవంగా ఎడ్లబండ్ల ఊరేగింపు


రామారెడ్డిలో ఎడ్లబండ్ల ఊరేగింపులో పాల్గొన్న పెద్దలు

రామారెడ్డి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉగాది పర్వదిన పురస్కరించుకొని ఆదివారం మున్నూరు కాపు ముదిరాజ్ సంఘాల నేపథ్యంలో గ్రామ గుడిలో వద్ద ప్రధాన వీధుల్లో ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం రైతులు ఎడ్లబండ్లను ఊరేగింపు చేపట్టడంతో మహిళలు ఎడ్లబండ్ల ముందు ఉండి ఎడ్లను నీళ్లతో కడిగి మొక్కలు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు, పెద్దలు, యువకులు, ముదిరాజ్ నాయకులు, పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

వేసవి కాలం.. వాహనాలు జాగ్రత్త!

● ముందు జాగ్రత్తలతోనే ప్రమాదాల నియంత్రణ ● వేసవికాలంలో నీడలో వాహనాలను ఉంచాలి
● ఎలక్ట్రిక్ వాహనదారులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి: అగ్నిమాపక శాఖ అధికారి గంగాదాస్


కారు ఇంజన్ వేడెక్కడంతో రిపేర్ చేస్తున్న మెకానిక్ దృశ్యం


మండుటెండలో ఉన్న వాహనాల దృశ్యం

బోధన్‌రూరల్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): వేసవి ప్రారంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. పగటి వేళ అడుగు బయట పెట్టాలంటే ప్రజలు భయపడుతున్నారు. భానుడి ప్రతాపంతో మనుషులే కాదు వాహనాలకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇటీవల హఠాత్తుగా ఓ కారులో మంటలు చెలరేగాయి. ప్రస్తుతం వేసవికాలంలో వాహనాలలో ప్రయాణించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. అత్యధిక ఉష్ణోగ్రతలతో వాహనాలకు ప్రమాదం పొంచి ఉందన్న విషయాన్ని గుర్తించాలి. వాహనాల్లో ఇంజన్, విద్యుత్ సరఫరా చేసే వైర్‌లలో సమస్యలు తలెత్తి మంటలు చెలరేగే అవకాశం ఉంది. వేసవిలో పగటి పూట వేగంగా వెళ్తున్న సమయంలో ఇతర వాహనాలను ఢీకొన్న సమయంలో పెట్రోల్, డీజిల్ లీకేజీ అయి మంటలు అంటుకునే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాలు నడుస్తున్న వాహనం నిలిపి ఉన్న వాహనం నుంచే ఆకస్మాత్తుగా మంటలు చెలరేగుతాయి. వాహనాల్లోని వైరింగ్‌లో నాణ్యత లోపం ముఖ్యంగా ఇంజన్ వేడెక్కడం, ఆయిల్, డీజిల్, పెట్రోల్, గ్యాస్ లీకేజీ కారణంగా మంటలు అంటుకునే ప్రమాదం ఉంది. మండు వేసవిలో పాత వాహనాలు ఎక్కువగా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వాహనాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయించుకోవాలి. వేసవిలో వాహనాల ఇంజన్‌లు వేడెక్కుతుంటాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ప్రమాదాల భారిన పడకుండా కాపాడుకోవచ్చు. ప్రస్తుతం ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, కార్లు వేల సంఖ్యలో నడుస్తున్నాయి. వేసవిలో ఈవీ వాహనాలు త్వరగా వేడెక్కి మంటలు అంటుకునే అవకాశాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈవీ వాహనాలను చార్జింగ్ చేసే సమయంలో ఎక్కువ దూరం వెళ్తున్న సందర్భాల్లో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

వైరింగ్ నాణ్యత లోపంతో షార్ట్ సర్క్యూట్ జరగవచ్చు

● గంగాదాస్, అగ్నిమాపక శాఖ అధికారి



బైక్, కారు, జీపు ఇతర వాహనాల్లో నాణ్యత లేని వైర్లను ఉపయోగించడంతో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకుని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. ఆయా వాహనాల తయారీ సమయంలో దాన్ని సామర్థ్యాన్ని తట్టుకునే విధంగా పంపిణీ, వైన్ ఫిట్టింగ్ ఉంటుంది. వాహనాల్లో వైరింగ్ దెబ్బతిన్న విషయం గుర్తించకపోవడం, వైర్లు ఒక దానికి మరొకటి కలవడంతో మంటలు అంటుకుని ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ లీకేజీలు గమనించకుంటే ఎండలకు ఇంజన్ వేడెక్కి హఠాత్తుగా మంటలు వ్యాపిస్తాయి. ఎలక్ట్రిక్ వాహన యాజమానులు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి.

మంటలు వచ్చేందుకు కారణాలు

● వాహనాల్లో వాడుతున్న ఇంధనాలన్నీ ఇంజన్ ఆయిల్, పెట్రోల్, డీజిల్, గ్యాస్ మండే స్వభావం ఉన్నవి.
● వేసవిలో ఇంజన్ త్వరగా వేడెక్కుతుంది. దూర ప్రయాణంలో మధ్యలో కొంత సమయం విరామం తీసుకోవాలి.
● ఇందనాలు ఏ మాత్రం లీకైనా వేడికి మంటలు వచ్చేందుకు అవకాశం ఉంటుంది.
● వాహనాల్లో తక్కువ నాణ్యత వైర్లు వాడటంతో కూడా స్పార్క్ వచ్చి మంటలు అంటుకునే ప్రమాదమున్నది.
● వాహనాల్లో ఫాగ్ లైట్స్ సెల్‌ఫోన్ చార్జర్, ఇతర డెకోరేషన్ లైట్స్ వంటి అదనంగా బిగించడంతో వైరింగ్‌పై లోడ్ పడి దెబ్బతింటున్నాయి.
● పాత వాహనాలకు గ్యాస్‌కిట్‌లను అమర్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే లీకేజీ కారణంగా మంటలు అంటుకుంటాయి.
● షోరూం ఎల్‌పీజీ వర్షన్‌లో వచ్చిన కార్లు కాకుండా పాత కార్లకు తక్కువ నాణ్యత కలిగిన గ్యాస్ కిట్లు అమర్చడంతో గ్యాస్ లీకేజీతో ప్రమాదాలు జరుగుతాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● ప్రతి కారును నిర్ణీత సమయంలో సర్వీసింగ్ చేయించుకోవాలి.
● 10వేల కిలో మీటర్లు తిరిగిన తర్వాత వాహనం ఇంజన్‌లో ఉండే ఆయిల్ పిల్లర్లను మార్చుకోవాలి.
● కారు నుండి మంటలు వచ్చినప్పుడు దూరంగా ఉండాలి.
● అటు వైపు ట్రాఫిక్ రాకుండా చూడాలి.
● వాహనంలో ఉన్నప్పుడు మంటలు కాలుతున్న వాసన వస్తే వాహనాన్ని వెంటనే నిలిపివేసి తనిఖీ చేశారు.
● మండే స్వభావం ఉన్న గ్యాస్ డబ్బాలు, ఇంధనాలు తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలి.
● కారు ఇంజన్ కూలింగ్ కోసం కూలెంట్ వాటర్‌ను పోయాలి. ఇది ఇంజన్ వేడెక్కకుండా కాపాడుతుంది.
● తరుచూ ఇంజన్ ఉష్ణోగ్రత్తను తనిఖీ చేస్తూ ఉండాలి.
● గుర్తింపు పొందిన సెంటర్‌లలో వాహనాలను సర్వీసింగ్ చేయించాలి.

స్వయం ఉపాధికి భరోసా

● రాజీవ్ గాంధీ యువ వికాస పథకం
● దరఖాస్తులు చివరి తేదీ ఏప్రిల్ 5

ఆర్మూర్ రూరల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి పొంది జీవితంలో స్థిరపడేందుకు రుణాలను అందజేయడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా నిరుద్యోగులకు ఈ రుణాలను అందజేయనున్నారు. ఐదు లక్షల మందికి ఆర్థికంగా సహాయం చేయడానికి ఈ పథకం ప్రవేశపెట్టామని ప్ర భుత్వం ప్రకటించింది. ఈ నెల 15వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రా రంభమైంది. ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో లబ్ధిదారులు దరఖాస్తు చేసు కోవాలి. ఇలా ఉండగా ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాల్లో మండలానికి ఎ న్ని యూనిట్లు అన్న పూర్తి వివరాలు లేకపోవడంతో లబ్ధిదారులు దరఖాస్తు చే సుకోవడానికి ముందుకు రావడం లేదు. రాజీవ్ యువ వికాస పథకం ద్వారా సబ్సిడీపై రుణాలు అందజేసి స్వయం ఉపాధి కల్పించడం మంచి విషయమై నప్పటికీ దీనిపై ప్రచారం సరిగా చేయలేదని పలువురు పేర్కొంటున్నారు.

రుణ సబ్సిడీ ఇలా..

రాజీవ్ యువ వికాస పథకం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు మూడు కేటగిరిలలో రుణాన్ని అందజేయనున్నారు. కేటగిరిలో ఎంచుకున్న యూనిట్ ప్రకారం రుణం పొందిన దాన్ని బట్టి సబ్సిడీ అందజేస్తారు. రూ.50వేల వరకు పూర్తి సబ్సిడీ కాగా రూ.లక్ష రుణానికి 80శాతం సబ్సిడీ, రూ.2లక్షల రుణానికి 70శాతం సబ్సిడీ, రూ.3లక్షల రుణానికి 60శాతం సబ్సిడీని ప్రభుత్వం ఇవ్వనుంది. దరఖాస్తుదారులు తమ దరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, వ్యవసాయ రంగానికి సంబంధించిన రుణాలకు పట్టాదార్ పాస్‌పుస్తకం, వాహనాలు, రవాణా సంబంధిత రుణాలకు డ్రైవింగ్ లైసెన్స్, వికలాంగులు సదరం సర్టిఫికెట్‌ను జత చేసి పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మీ సేవలో గాని, ఇంటి నుంచి గాని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చు. గ్రామీణ ప్రాంతం వారికి వార్షిక ఆదాయం రూ.లక్ష 50 వేల లోపు ఉండాలని, మున్సిపల్ ప్రాంతాల వారికి రూ.2 లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ పత్రం అందజేయాలి. రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పోరేషన్‌ల ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఏప్రిల్ 5వ తేదీ కాగా 6వ తేదీ నుంచి లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియను మొదలు పెట్టనున్నట్టు తెలిసింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన ఎంపిక చేసిన లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలను (ప్రొసీడింగ్స్) అందజేయనున్నారు.

లబ్ధిదారులకు అందజేసే యూనిట్లు..

స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అందజేస్తున్న రాజీవ్ యువ వికాస పథకంలో సుమారు 100వరకు యూనిట్లు ఉన్నాయి. వీటిలో ఆటో మొబైల్ షాప్, బేకరి, హెయిర్‌కటింగ్ షాప్, బ్యూటీ పార్లర్, కార్‌పెంటర్ దుకాణం, ఇటుక వ్యాపారం, ఫోటో స్టూడియోతో పాటు వివిధ రకాల వ్యాపారాలు ఉన్నాయి. అదే విధంగా వ్యవసాయ రంగానికి సంబంధించి డెయిరీ ఫాం, పౌల్ట్రీ ఫాం, గొర్రెలు, మేకల పెంపకం, చేపల వ్యాపారం, కోడిగుడ్ల వ్యాపారం, పశుపోషణలో గేదేలు, అవుల పెంపకం, వర్మికంపోస్టు, ఆయిల్ పామ్ పంటల సాగు, వేరుశెనగ యంత్రం (ఆయిల్ మిల్), పత్తి సేకరణ యంత్రం, పంప్‌సెట్లు, ఆయిల్ కంప్రెషర్‌లు, ఆయిల్ ఇంజన్‌తో పాటు పలు వ్యాపారాలకు సంబంధించిన యూనిట్లు ఉన్నాయి. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథ కాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అధికారులు సూచించారు.

రైతులను ఆందోళనకు గురిచేస్తున్న సజ్జ పంట


తెగుళ్లు సోకిన సజ్జ పంట

డొంకేశ్వర్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఆరు గాలం కష్టపడి పండించిన పంటకు తెగుళ్లు సోకి రైతుకు పెట్టుబడులు కూడా నిండని పరిస్థితి ఏర్పడుతున్నాయి. తెగుళ్ల నివారణకు మందులు పిచికారి చేయనిదే పంట చేతికి వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. సజ్జ పంట సాగు చేస్తున్న రైతులు ఒకటి నుంచి నాలుగు సార్లు మందులను పిచికారి చేస్తున్నారు. డొంకేశ్వర్ మండల రైతులను సజ్జ పంట ఆందోళన కలిగిస్తుంది. తెగుళ్ల కారణంగా దిగుబడి తగ్గిపోయి ఆర్థికంగా నష్టపోయే పరి స్థితులు నెలకొన్నాయి. మండలంలో సాగు చేసిన సజ్జ పంటకు కత్తెర పురు గు, మోగి పురుగు తెగులు సోకింది. డొంకేశ్వర్ మండల పరిధిలో సుమారు 627 ఎకరాల్లో సజ్జ పంటను రైతులు సాగు చేస్తున్నారు. పసుపు పంటను తీసిన తరువాత కొద్ది రోజుకు అదే భూమిలో సజ్జ పంటను వేస్తారు. అతి త క్కువ సమయంలో చేతికి వచ్చే ఈ పంటకు శ్రమ పెట్టుబడి తక్కువగా ఉం డటంతో ఆర్థికంగా లాభపడటానికి అవకాశం ఉంటుందని రైతులు సజ్జ పం టను పండిస్తారు. అయితే ఇప్పటికే కొంతమేర సజ్జ పంటకు తెగులు సోకి కొంత పంట నష్టం జరిగింది. దీంతో పంట దిగుబడిపై రైతులకు ఆశలు స న్నగిల్లుతున్నాయి. కత్తెర పురుగు ఉధృతి తగ్గడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి ప్రాంత రైతులు ఎర్రజొన్న, పసుపు పంటలతో పాటు అధిక విస్తీర్ణంలో సజ్జ పంటను కూడా సాగు చేస్తున్నారు. గత సంవత్సరం సజ్జకు క్వింటాలుకు 7500 వరకు వచ్చింది. ఈ ఏడాది సజ్జకు 6500 పలుకు తుంది. కాగా పురుగు సోకడంతో దిగుబడి తగ్గె అవకాశాలు ఉన్నాయని రైతు లు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది కంటే సాగు విస్తీర్ణం పెరగడంతో సజ్జకు ఏకంగా 1000 రూపాయల వరకు ధరను దళారులు తగ్గించారు. ధర కూడా అంతంత మాత్రంగానే ఉందని రైతులు వాపోతున్నారు. సజ్జ పంట ను సాగు చేస్తున్న రైతులకు పురుగు ఉధృతికి దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు

● మధుసుదన్, మండల వ్యవసాయాధికారి, డొంకేశ్వర్



సజ్జకు తెగుళ్లు సోకాయని రైతులు ఆందోళన చెందవద్దు. కాండం తొలు చు పురుగు బాగా ఎదిగిన లార్వాలు కాండాన్ని లోపల భాగాలను తొలచి తినడం వల్ల మోగి చనిపోతుంది. పంటను కంకి దశలో ఆశిస్తే తెల్ల కంకులు ఏర్పడతాయి. ఈ పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెం జోట్ 150 గ్రాం ఒక ఎకరానికి లేదా సైనిటోరియం 11.7 శాతం స్ప్రే 100 ఎంఎల్ ఎకరాకు పిచికారి చేసుకోవాలి. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులను పిచికారి చేసినప్పుడే పంటకు సోకిన పురుగులు నివారించవచ్చు.

తెగుళ్లతో దిగుబడి తగ్గే అవకాశం ఉంది

● కండెల సుమన్, డొంకేశ్వర్



సజ్జ పంటకు తెగుళ్ల నివారణకు రెండుసార్లు మందులు పిచికారి చేశాను. ఈ తెగుళ్లతో దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయి. సజ్జ పంటకు ధర గతంలో ఉన్నదాని కంటే తక్కువగా ఉంది. ఈ తెగుళ్లతో పెట్టుబడులు ఎక్కువైతున్నాయి. పంటకేమో ధర లేదు. పెట్టుబడి ఖర్చులు అయినా నిండని పరిస్థితి నెలకొంది.



పంచాంగం పఠనం చేస్తున్న పండితుడు, పంచాంగం వింటున్న ఎమ్మెల్యే

ప్రతీఒక్కరు ధర్మాన్ని కాపాడాలి: అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ కల్చరల్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు సనాతన ధర్మాన్ని కాపాడాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని బస్వాగార్డెన్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలతోపాటు కిషన్ గంజ్‌లోని పట్టణ ఆర్యవైశ్య సంఘం, నాందేవ్‌వాడ ఆర్యవైశ్య సంఘంలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం అంటే శుభాలను కలిగించేది అర్థం అని ఈ సంవత్సరం ప్రజలంతా పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉంటారని అన్నారు. నాటి పెద్దలు సంప్రదాయాలను మనకు అందించారంటే శాస్త్రీయంగా నిగూఢమైనటువంటి అర్థం ఉంటుందని, వాటిని పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ ప్రధాన వక్త మల్లికార్జున్ మాట్లాడుతూ ఉగాది మహోత్సవం ప్రతియేటా ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటామని అన్నారు. ఈ సంవత్సరానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని వంద సంవత్సరాల రాష్ట్రీయ స్వయం సేవక్ కార్యక్రమంలో ఎన్నో ఒడిదొడుకులతో ముందుకు సాగుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా ఆర్‌ఎస్‌ఎస్ ఉగాది పర్వదినం నుంచి వంద సంవత్సరాల వేడుకలను ఆరంభించిందని అన్నారు. కుటుంబ సమేతంగా ఆనందంగా వేడుకలు నిర్వహించడం సనాతన సంప్రదాయంగా వస్తుందని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు, పండుగలు పర్వదినాల వివరాలను మాకునూరి పురుషోత్తమాచార్య పంచాంగ పఠనం ద్వారా వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు అంకం గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మన్‌కీ బాత్ ప్రసారాన్ని వీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వీక్షించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో బీజేపీ నేతలతో కలిసి కార్యక్రమాన్ని చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ మన్‌కీ బాత్ ద్వారా తన ఆలోచనలు ప్రజల్లోకి పంపించారని అన్నారు. తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు అక్కా చెల్లెళ్ల యొక్క అద్భుతమైన ప్రయత్నాన్ని ప్రస్తావించారని అన్నారు. సోదరీమనులైన మహువ (ఇప్ప) పువ్వును ఉపయోగించి రుచికరమైన ఆహారపదార్థాలు, స్వీట్లు తయారుచేస్తున్నారని, ఆదివాసీ సంప్రదాయాన్ని ఆధునికతతో మేళవించి సంప్రదాయ పుష్పానికి కొత్త ఉపయోగాలు కనుకున్నారని అన్నారు. వారి ప్రయత్నం మూలంగా మహువ పువ్వు కొత్త మార్కెట్ అవకాశాలు పెరిగాయని ఆదివాసీ సముదాయాలకు ఆర్థిక అభివృద్ధి చెందే దిశగా కొత్త మార్గాన్ని సూచించాయని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల, జిల్లా నాయకులతో పాటు తాజా మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దరాంమందిర్‌లో శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభం

నిజామాబాద్ కల్చరల్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): వేదపండితుల వేదమంత్రోచ్ఛరణలతో పెద్దరాంమందిర్‌లో శ్రీరామ నవమి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు శ్రీనివాస్ బ్రహ్మేశ్వర్‌కర్ దేవతల మూల విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలు ప్రారంభ సూచికగా మఠ అధిపతి ధ్వజాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాదంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇందూరు తిరుమలలో సాంస్కృతిక కార్యక్రమాలు

మోపాల్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో ఉన్న ఇందూరు తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం నాట్య తరంగిణి నృత్య అకాడమి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిష్యబృందం వివిధ నృత్య రూపకాలను ప్రదర్శించారు. ఆహుతులను, భక్తులను ఈ నృత్యాలు విశేషంగా ఆకర్షించాయి. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమారాచార్య స్వామి, సేవకులు నరాల సుధాకర్, నర్సారెడ్డి, భాస్కర్, ఆయా గ్రామాల ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గుడిపాడ్వ వేడుకలు

నిజామాబాద్ కల్చరల్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రీయులు ఎంతో సంబురంగా గుడిపాడ్వ ఉత్సవాలను ఆదివారం జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఇంటి ముందు, సంఘ కార్యాలయాల ముందు ధ్వజాలను ఆరోహన చేశారు. పలు ప్రాంతాల్లో మహారాష్ట్రీయులు ధ్వజానికి సూచకగా కట్టెకు రాగిచెంబు పెట్టి పూజలు చేశారు. గుడిపాడ్వ వేడుకలో భాగంగా పలురకాల నైవేద్యాలను తయారు చేసి దేవతలకు భక్తిశ్రద్ధలతో సమర్పించుకున్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి, నాందేవ్‌వాడ, హమాల్‌వాడి, బోధన్, సాలూర్, వర్ని ప్రాంతాల్లో గుడిపాడ్వ ఉత్సవాలను సంబురంగా జరుపుకున్నారు.

గ్రూప్-1లో జిల్లావాసి ప్రతిభ

నిజామాబాద్ అర్బన్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 ఫలితాలలో జిల్లావాసి సత్తా చాటాడు. ఆదివారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాలలో జిల్లాకు చెందిన మాదారి ఆనంద్‌కుమార్ రాష్ట్రస్థాయి ఓపెన్ కేటగిరిలో 658వ ర్యాంక్ సాధించాడు. బీసీ-సీ కేటగిరిలో మల్టీ జోన్ పరిధిలో సెకండ్ ర్యాంక్ సాధించారు. ఆర్‌డీవో, డీఎస్పీ, ఆడిట్ ఆఫీసర్‌గా జాబ్ వచ్చే అవకాశం ఉంది. ఇటీవల విడుదలైన గ్రూప్-3 ఫలితాలలోనూ ఆనంద్ రాష్ట్రస్థాయి ఓపెన్‌లో 506వ ర్యాంక్‌తో పాటు బీసీ-సీ కేటగిరిలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. గతంలో విడుదలైన గ్రూప్-1, 2 ఫలితాలలో జిల్లాకు చెందిన మాదరి ఆనంద్‌కుమార్ ప్రతిభచాటారు. గ్రూప్-2లో బీసీ-సీలో రాష్ట్ర వ్యాప్తంగా 5వ ర్యాంకు సాధించాడు. గతంలో గ్రూప్-4 ఫలితాలలో కమర్షియల్ టాక్స్‌లో ఉద్యోగానికి ఎంపిక కాగా ప్రస్తుతం ఆ ఉద్యోగం చేస్తున్నాడు. కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ ఆనంద్ స్వగ్రామం కాగా ఆనంద్ భార్య తేజస్విని కామారెడ్డిలో రెవెన్యూ విభాగంలో సీనియర్ సహాయకురాలిగా పనిచేస్తోంది.

జిల్లా ప్రజలకు ప్రముఖుల రంజాన్ శుభాకాంక్షలు

నిజామాబాద్‌అర్బన్, మార్చి30 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన ప్రముఖులు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు సురేష్‌రెడ్డి, ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్సీలు కొమురయ్య, అంజిరెడ్డి, కవిత, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, రాకేష్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, ఈరవత్రి అనిల్, తాహెర్‌బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశవేణు, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, అంకిత్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వేసవి తీవ్రతలోనూ నియమనిష్టలతో దాదాపు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వర్తించడం ఎంతో గొప్ప విషయమన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో మెలగాలని, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, ధానధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిమగ్నమైన ముస్లీం సోదరులు అదే స్ఫూర్తితో సోమవారం నాటి ఈద్ ఉల్ ఫితర్ నమాజ్‌ను కూడా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మొద్దు

మోపాల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముకొని మోసపోవద్దని పాల్దా సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రైతులకు సూచించారు. ఆదివారం నిజామాబాద్ రూ రల్ మండలంలోని పాల్దా సొసైటీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు లింగం, పాలకవర్గం సభ్యులు మాధవరెడ్డి, మహేష్, నర్సయ్య, జితేందర్, చంద్రకాంత్, రాంరెడ్డి, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా ఘనంగా ఉగాది వేడుకలు



ఘన్‌పూర్‌లో పంచాంగ శ్రవణం పఠిస్తున్న పండితుడు



హనుమాన్ మందిరం వద్ద పచ్చడి పంపిణీ చేస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి, మార్చి30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు ఉగాది పర్వదినాన్ని భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఆయా ఆలయాల్లో వేదపండితులు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. పాడిపంటలు సమృద్ధిగా కురుస్తాయని పంచాంగ శ్రవణకర్తలు పేర్కొన్నారు. అంతేకాకుండా మిట్టపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతల చుట్టూ ట్రాక్టర్ల ఊరేగింపు నిర్వహించారు. ఖిల్లా డిచ్‌పల్లి, సుద్దపల్లి గ్రామాల్లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ యువకులు కోలాటాలు ఆడి ఉగాది సంబరాలను జరుపుకున్నారు. అంతేకాకుండా ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో రామాలయం చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఉగాది పండుగ సందర్భంగా ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డిచ్‌పల్లి ఎస్సై ఎండీ షరీఫ్ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు.

పంచాంగాల అందజేత

నిజామాబాద్ కల్చరల్: విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని బ్రాహ్మణులకు ఉచితంగా పంచాంగాలను అందజేశారు. ఆదివారం నగరంలోని గాజులపేట్‌లోగల నవ్య బుక్ స్టాల్ అధినేత గంగాధర్ పంచాంగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అందజేశారు. గత 10 సంవత్సరాలుగా బ్రాహ్మణులకు పంచాంగాలను అందజేయడం జరుగుతుందని అన్నారు.

కార్యక్రమంలో గోవిందుల శ్రీవత్సస్, గోపాలం విజయభూషణ్, సేనాపతి శ్రీనివాసాచార్య, గోపాలం ప్రసాద్, లక్ష్మీచరణ్ పాల్గొన్నారు.

హనుమాన్ మందిరం వద్ద..

మోపాల్: రూరల్ మండలంలోని సారంగపూర్ హనుమాన్ మందిరం వద్ద ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం గ్రామ యువకులు పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. హనుమాన్ ఆలయానికి వచ్చే భక్తులందరికీ ఉగాది పచ్చడిని ప్రసాదంగా పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చిన ప్రతి ఒక్కరు పచ్చడిని స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది

ధర్పల్లి: మండలంలో ఉగాది వేడుకలను ఆదివారం ఘనంగా జరిగాయి. ఉగాది సందర్భంగా ధర్పల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో యువకులు కోలాటం ఆడుతూ ఆకట్టుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ మందిరంలో పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేశారు.



పంచాంగాలను అందజేస్తున్న దృశ్యం

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మోపాల్: మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంట పశువులు బాగుండాలని ఆలయాల్లో ఉన్న గుడిల చుట్టూ ఎడ్ల బండ్లతో ప్రదక్షిణలు చేయించారు. మండలంలోని సిర్పూర్, నర్సింగ్‌పల్లి, మోపాల్, ఠాణాకుర్దు, తదితర గ్రామాల్లో ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. సిర్పూర్ సిద్దులగుట్ట ఆలయానికి గ్రామస్తులే కాకుండా ఇతర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయం ఆలయం వద్ద జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

డిచ్‌పల్లి: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని దూస్‌గాం గ్రామంలో ప్రముఖ శివాలయంలో గ్రామ పెద్దలు, వీడీసీ కమిటీ సభ్యులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయానికి ఎంతో ప్రతిష్టగలదని మాజీ సర్పంచ్ శివారెడ్డి తెలిపారు. ఉగాది పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు ఈ ఆలయ ప్రాంగణంలో అభిషేకాలు, రథోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

కాంగ్రెస్ పేదల పార్టీ: రూరల్ ఎమ్మెల్యే

మోపాల్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పేద ప్రజలకు అండగా ఉంటే పార్టీ అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్‌రూరల్ మండలంలోని మల్కాపూర్ తండాలో ఆదివారం సేవాలాల్ మహారాజ్ రామారావు మహారాజ్ జగదాంబ దేవి 29వ ఉగాది వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి, పౌరపీఠాధిపతి బాబుసింగ్, పిట్లకృష్ణ మహారాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు, ప్రజాసంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. తన గెలుపు కోసం గిరిజనులు ఎంతో కృషి చేశారని వారిని జీవితంలో మర్చిపోనని అన్నారు. గిరిజన అభివృద్ధి కోసం తాను ఎంతో కృషి చేస్తానని తెలిపారు. మల్కాపూర్ గ్రామాభివృద్ధి కోసం 15 నెలల్లోనే సుమారు రూ.20 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఉన్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. గత పాలకులు ప్రజాసంక్షేమాన్ని మర్చిపోయారని మండిపడ్డారు. మల్కాపూర్ తండాలో ఉగాది సందర్భంగా జగదాంబ ఆలయం వద్ద పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు, జాతరను నిర్వహించడం అభినందనీయమన్నారు. గిరిజనుల మేలును ఎప్పుడూ మర్చిపోనని తెలిపారు. బాబుసింగ్ మాట్లాడుతూ గిరిజనులు భక్తిమార్గంలో నడుచుకోవాలని సూచించారు. పిట్లకృష్ణ మహారాజ్ మాట్లాడుతూ ధర్మాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరు బాగుపడతారని అన్నారు. గిరిజనుల ఆరాధ్యదైవమైన రామారావు మహారాజ్‌ను మర్చిపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మున్నినాయక్, పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, యాదగిరి, భోజన్న, సొసైటీ చైర్మన్ స్వామి, పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, గిరిజన పెద్దలు, గిరిజనులు పాల్గొన్నారు.



మైనార్టీ మతపెద్దలతో మాట్లాడుతున్న సీపీ సాయి చైతన్య

ఈద్గాలను పరిశీలించిన సీపీ

నిజామాబాద్ అర్బన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పలు ఈద్గాలను, మసీద్‌లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ఆదివారం సందర్శించారు. 5వటౌన్ పరిధిలోని శాంతినగర్ ఈద్గాను పరిశీలించారు. ఖిల్లా ప్రాంతంలో ఉన్న ఈద్గాలను పరిశీలించారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో 450 పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు సీపీ తెలిపారు.

నేడు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం నిజామాబాద్ నగరంలో ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ట్రాఫిక్ మళ్లి ంపు చేయనున్నట్లు ట్రాఫిక్ సహాయ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఒక ప్రక టనలో తెలిపారు. బోధన్ వెళ్లే ఆర్టీసీ బస్సులు ఇతర భారీ వాహనా లు బస్టాండ్ నుంచి బయలుదేరి జెడ్పీ మీదుగా బైపాస్ రోడ్, అర్సాప ల్లి రైల్వేగేట్ మీదుగా బోధన్ వెళ్లాలని, బోధన్ నుంచి నిజామాబాద్ వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు అర్సపల్లి రైల్వేగేట్ మీదుగా నూతన కలెక్టరేట్ బైపాస్ మీదుగా రావాలని పేర్కొన్నారు.

పండుగ పూట ఎల్లారెడ్డిలో విషాదం

(5వ పేజీ తరువాయి)

పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపూర్ అగ్రహారం గ్రామానికి చెందిన బొమ్మర్థి లింగయ్య, తండ్రి లక్ష్మయ్య, భార్య మౌనిక(26), ఇద్దరు కూతుళ్లు మైథిలి (10), అక్షర(9), కుమారుడు వినయ్(7)లతో కలిసి వ్యవసాయ కూ లి పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. కాగా గతంలో లింగయ్యకు మండలంలోని కళ్యాణి గ్రామానికి చెందిన శ్యామల అనే మహిళతో వివాహం అయింది. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు సంతానం ఉన్నారు. అనంతరం కొన్నాళ్ల క్రితం లింగయ్య మొదటి భార్య శ్యామల అనారోగ్యంతో చనిపోయింది. తర్వాత అతను లింగంపేట్ మండలం షెట్‌పల్లికి చెందిన మరో మహిళ మౌనికను వివాహం చేసుకున్నాడు. శనివారం మధ్యాహ్నం మౌనిక గ్రామ సమీపంలో ఉన్న చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లగా ఆమెతో పాటు ఇద్దరు కూతుళ్లు మైథిలి, అక్షర, కుమారుడు వినయ్ వెళ్లారు. చెరువులో స్నానం చేస్తుండగా చెరువు లోతు ఎక్కువగా ఉండడంతో పిల్లలు నీటిలో మునుగుతుండగా చూసిన మౌనిక వారిని కాపాడబోయి మౌనిక కూడా చెరువులో నీట మునిగింది. రాత్రి అయినా చెరువు వద్దకు వెళ్లిన తల్లి, పిల్లలు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు చెరువు వద్దకు వెళ్లి చూడగా అక్కడ తల్లి, పిల్లల బట్టలు, చెప్పులను చూసి చెరువులో నీట మునిగి ఉండవచ్చని భావించారు. దీంతో వారు ఎల్లారెడ్డి పోలీసులకు సమాచారం అందించారు. రాత్రి ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గజ ఈతగాళ్లతో వెతుకగా మొదట అక్షర మృతదేహం వెలికి తీశారు. అర్థరాత్రి కావటంతో మృతదేహాల గాలింపునకు ఇబ్బందులు తలెత్తడంతో నిలిపివేశారు. ఆదివారం తెల్లవారు జామున పోలీసులు, గజ ఈతగాళ్ల చెరువులో గాలింపు చేపట్టగా మౌనిక, మైథిలి, వినయ్ మృతదేహాలను వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఇద్దరు అమ్మాయిలు మైథిలి, అక్షర మెదక్‌లోని ఓ ప్రభుత్వ హాస్టల్లో చదువుకుంటూ ఉండేవారని ఉగాది పండుగ ఉందని ఇంటికి రావడంతో అనంత లోకాలకు వెళ్లిపోయారని బంధువులు, గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. కుమారుడు వినయ్ అదే గ్రామంలో 2వ తరగతి చదువుకుంటున్నాడు. అయితే తల్లి కూతుళ్ల మరణాలపై పలుఅనుమానాలు వ్యక్తమవుతున్నట్లు గ్రామంలోని కొందరు చర్చించుకుంటున్నారు. మృతురాలు మౌనిక భర్త లింగయ్య మధ్య కుటుంబకలహాలు ఉండేవని, దీంతో తల్లి కూతుళ్ల ఆత్మహత్య చేసుకున్నారా లేదా ఎవరైనా హత్య చేసి ఉంటారా అనేది అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు లింగయ్యను అదుపులోకి దర్యాప్తు ప్రారంభించారు.

'స్థానిక' సంస్థల ఎన్నికలపై ప్రధాన పార్టీ నేతల చూపు!

(5వ పేజీ తరువాయి)

మందే ఉన్నారు. ఈ దఫా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలో కీలకమైన సీట్లు సాధించే విధంగా ఆ పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను గ్రామాల్లో ప్రచారం చేస్తూనే అవసరమైన పనులను చేస్తున్నారు. పథకాలు వర్తింపజేస్తూనే ఆరోగ్యశ్రీ, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తూ మద్దతును కూడగడుతున్నారు. ఇతర పథకాల కోసం ప్రయత్నాలు చేస్తూ గ్రామాల్లో ఉంటూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా పోటీ చేయడంతో పాటు కీలకమైన సర్పంచ్ పదవులను చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. మండల పరిషత్‌లో, జెడ్పీ, మున్సిపాలిటీల పీఠాలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నారు. పదేళ్ల పాటు బీఆర్‌ఎస్‌యే కీలక స్థానాలను కైవసం చేసుకోవడంతో ఈ దఫా మెజార్టీ సీట్లను సాధించే విధంగా పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపాలిటీలతో పాటు జెడ్పీని చేజిక్కించుకుంటే తమకు పట్టు ఉంటుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. అదే రీతిలో మండలాల వారిగా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రయత్నాలు చేస్తున్నారు. మండల స్థాయిలో నిర్వహించే అన్ని కార్యక్రమాలకు కీలక నేతలు హాజరయ్యే విధంగా చూడటంతో పాటు పూర్తిస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికలపై దృష్టిపెట్టి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరికి ధీటుగానే బీజేపీ పార్టీ నేతలు గ్రామస్థాయి నుంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. బూత్ స్థాయిలో ఇంచార్జిలను నియమించి కార్యక్రమాలు చేపడుతున్నారు. మండల స్థాయి నేతలందరూ స్థానిక సంస్థల పదవుల పై దృష్టిపెట్టి పనిచేస్తున్నారు. కీలక ప్రజాప్రతినిధులందరూ మండల స్థాయి కార్యక్రమాల్లో పాల్గొం టున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే ఎజెండాగా ముందుకు పోతున్నారు. గత ఎన్నికలకు ఈ దఫా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకమైన సీట్లను సాధించే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయతీతో పాటు మండల పరిషత్‌లు, జెడ్పీలో తగిన ప్రాధాన్యత ఉండే విధంగా కసరత్తు చేస్తున్నారు. గత ఎన్నికల్లో మున్సిపాలిటీలో కీలక స్థానాలను సాధించిన బీజేపీ పార్టీ నేతలను ఈ దఫా చైర్మన్ పీఠాలను దక్కించుకునే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీలపై దృష్టి పెట్టి పనిచేస్తున్నారు. ఈ రెండు పార్టీలకు ధీటుగానే బీఆర్‌ఎస్ పార్టీ నేతలు కూడా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జెడ్పీలో పోటీ చేసే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీలోనూ కీలక ప్రాతినిధ్యం ఉండే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల పాటు గ్రామ పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో కీలకమైన సీట్లను సాధించిన ఆ పార్టీ నేతలు మళ్లీ నిలబెట్టుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంగా మూడు పార్టీల నేతలు పూర్తి స్థాయిలో ఈ ఎన్నికలపై దృష్టిపెట్టి పనిచేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన పోటీలో ఉండే విధంగా భారీగా ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా ఈ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.130	రూ.200	రూ. 220
వెన్‌కాబ్(కిలో)	రూ.145	రూ.210	రూ. 230

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.91,400	రూ.84,400	రూ.1050

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : సికిందర్ (హిందీ) (10.00, 1.00, 4.00, 7.00, 10.00)
స్క్రీన్-2 : మ్యాడ్ స్క్వేర్ (10.35, 1.20, 7.40, 10.25)
: ఎల్-2 ఎంపురాన్ (4.05)
స్క్రీన్-3 : వీర ధీర (10.15)
: సికిందర్ (హిందీ) (1.35)
: మ్యాడ్ స్క్వేర్ (4.35)
: రాబిన్‌హుడ్ (7.20, 10.30)
స్క్రీన్-4 : రాబిన్‌హుడ్ (10.00, 1.10, 4.20)
: వీరధీర (7.30)
: ఎల్-2 ఎంపురాన్ (10.50)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : మ్యాడ్ స్క్వేర్ (10.40, 1.20, 4.20, 7.20, 10.20)
స్క్రీన్-2 : రాబిన్‌హుడ్ (10.50, 4.45, 7.30, 10.30)
: వీరధీర (1.35)
స్క్రీన్-3 : సికిందర్ (హిందీ) (11.00, 1.40, 4.30, 7.30, 10.20)

లలితామహల్ : కోర్టు (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : రాబిన్‌హుడ్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : సికిందర్ (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : మ్యాడ్ స్క్వేర్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్